యూనిట్ 1

# ౨. ఎవరేం పని చేస్తారు?



ఇది కమల ఇల్లు. కమలవాళ్ల ఇంట్లో వాళ్ల అమ్మ, నాన్న, తాతయ్య, నాయనమ్మ, తమ్ముడు ఉంటారు. వాళ్లు ఏం చేస్తున్నారో పరిశీలించండి.



కమలవాళ్ల నాన్న ఇంటి పనుల్లో అమ్మకు సహాయం చేస్తాడు. వాళ్ళ నాన్న చేసే పనుల్లో కమల, వాళ్ళ తమ్ముడు కూడా సహాయం చేస్తారు. కమలవాళ్ళ తాతయ్యా, నాయనమ్మా కూడా ఇంటిపనుల్లో సహాయపడతారు. ఇలా ఇంటి పనుల్లో అందరూ ఒకరికొకరు సహాయం చేసుకుంటారు.

కుటుంబాలలో పెద్దవాళ్లు ఇంటిపనులతో పాటు బయటిపనులు కూడా చేస్తారు. పొలాల్లో, ఫ్యాక్టరీల్లో, ఇళ్లుకట్టడంలో, రోడ్డువేయడంలో, కార్యాలయాల్లో రకరకాల పనులు చేస్తారు. ఇంట్లోని పెద్దలు చేసే వివిధ రకాల పనులవల్ల కుటుంబానికి ఆదాయం వస్తుంది.



మీ ఇంట్లోవాళ్లు ఏ ఏ పనులు చేస్తారో చెప్పండి. కింది పట్టికలో రాయండి.

| కుటుంబ సభ్యుల పేర్లు | ఇంట్లో చేసే పనులు | ఆదాయంకోసం బయట చేసేపనులు |
|---|---|---|
| | | |



## ఒకరికొకరు సహకరించుకోడం

కుటుంబంలోవాళ్లు రకరకాల పనులు చేస్తారు. కుటుంబాల్లోని పెద్దలు ఒక్కొక్కరు ఒక్కో రకమైన పని చేస్తారు. కొన్ని పనులను ఇంట్లోవాళ్లంతా కలిసి చేస్తారు.


**కింది చిత్రం చూడండి. ఎవరెవరు ఏపని చేస్తున్నారో చెప్పండి.**





- మీ కుటుంబంలో కూడా ఇలాగే ఒకరికొకరు ఏయే పనుల్లో సహాయం చేసుకుంటారు?
- మీరు ఏయే పనులు చేస్తారు? ఎవరికి సహకరిస్తారు?
- మీ ఇంట్లో అందరూ కలిసిచేసే పనులు ఏవి?







## చర్చించండి. వివరాలు పట్టికలో రాయండి.

మీ తరగతిలోని ఆరుగురు విద్యార్థులను అడగండి. వాళ్ల అమ్మ, నాన్నలు ఏయే పనులు చేస్తారు? ఇంట్లోవాళ్లందరూ కలిసి చేసే పనులు ఏవి? కింది పట్టికలో రాయండి.

| స్నేహితుని పేరు | అమ్మ చేసే పని | నాన్న చేసే పని | ఇంట్లో అందరూ కలిసి చేసే పనులు |
|---|---|---|---|
| 1. | | | |
| 2. | | | |
| 3. | | | |
| 4. | | | |
| 5. | | | |
| 6. | | | |

©SCERT not to be republished

- ఎక్కువమంది తల్లులు చేసే పనులు ఏవి?

  ..............................................................................................

  ..............................................................................................

- ఎక్కువ మంది తండ్రులు చేసే పనులు ఏవి?

  ..............................................................................................


  ..............................................................................................

- కుటుంబంలో అందరూ కలిసి చేసే పనులు ఏవి?

  ..............................................................................................

  ..............................................................................................

కుటుంబంలోని వ్యక్తులందరూ కలిసిమెలిసి పనులు చేసుకోవాలి. ఇలా ఒకరికొకరు సహాయం చేసుకోడం వల్ల ఒకరిపై ఒకరికి ప్రేమ, అభిమానం కలుగుతాయి.



## వృత్తులు

కుటుంబంలో అమ్మ, నాన్న, అందరూ రకరకాల పనులుచేయడంవల్ల మన అవసరాలు తీరుతూంటాయి. మన కుటుంబంలోలాగ ఊరిలో కూడా రకరకాల పనులు చేసేవాళ్లు ఉంటారు. వాళ్లను గురించి మీకు తెలుసా?





ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

గ్రామంలో వివిధ రకాల పనులు చేసేవాళ్ల చిత్రాలు కొన్ని కింద ఉన్నాయి. వాళ్ల వల్ల ఎలాంటి ఉపయోగముంటుందో చెప్పండి.



ఈయన సింగయ్య. బుట్టలు అల్లుతాడు.



ఈయన వెంకన్న. చెప్పులు కుడతాడు.




ఈయన కొమరయ్య. క్షౌరం చేస్తాడు.



ఈయన శంకరయ్య. కొయ్యపని చేస్తాడు.

- మీ గ్రామంలో కూడా ఈ పనులు చేసేవాళ్లు ఉన్నారా?
- మీ గ్రామంలో ఇంకా ఏయే పనులు చేసేవాళ్లు ఉన్నారు?



## చర్చించండి




మీ ఊళ్లో వివిధ పనులు చేసేవాళ్లు ఉంటారు కదా! రాజయ్య రోడ్లు ఊడవడం, కాలువలు శుభ్రం చేయడం వంటి పనులు చేస్తాడు. రాజయ్యలాగే ఊరిలో రకరకాల పనులు చేసేవాళ్లు ఇంకా ఎవరెవరు ఉంటారు? వాళ్లు ఆ పనులు చేయకపోతే ఏమౌతుంది?





గ్రామంలో అనేక రకాల పనులు చేసేవారు ఉంటారు. అన్నిపనులూ ముఖ్యమైనవే. ఆదాయంకోసం నైపుణ్యంతో చేసే పనులను 'వృత్తులు' అంటారు. అన్ని వృత్తులవాళ్లూ గ్రామ అభివృద్ధికి అవసరం. అందుకే అన్ని వృత్తులవాళ్లనూ గౌరవించాలి.



## పనిచేసే పిల్లలు



ఈమె కమల. కమలకు బడికి వెళ్లడం చాలా ఇష్టం. కానీ ఇప్పుడు బడికి వెళ్లడం లేదు. ఇంటిదగ్గర చెల్లెల్ని ఎత్తుకొని ఆడిస్తుంది. కమలవాళ్ల నాన్న పొలానికి, అమ్మ కూలిపనికి వెళ్తారు. కమల ఇంటిపని చేస్తూ రోజంతా ఇంటి దగ్గరే ఉంటుంది. ఎప్పుడైనా ఖాళీ సమయం దొరికితే తన పుస్తకాలను తీసి చదువుకుంటుంది. బడికి పోయే పిల్లల్ని చూసినప్పుడల్లా కమలకు బడికి వెళ్ళాలనిపిస్తుంది.

> పిల్లలు బడికి వెళ్లకుండా పనికి వెళ్లడంవల్ల కలిగే నష్టం ఏమిటి?
>
> బడికి వెళ్లని పిల్లలు కనిపిస్తే మనం ఏం చేయాలి?

తల్లిదండ్రులు పిల్లలను బడిలో చేర్పించాలి. చదువుకోడం పిల్లల హక్కు. కాబట్టి పిల్లలందరూ రోజూ బడికి వెళ్లాలి.

### కీలక పదాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | ఇంట్లో పనులు | 2. | బయటిపనులు | 3. | ఆదాయం |
| 4. | సహకారం | 5. | వృత్తులు | 6. | కలిసిచేసే పనులు |
| 7. | పనిచేసే పిల్లలు | 8. | పిల్లలందరూ బడికి వెళ్లాలి | | |

### మనం నేర్చుకున్నవి


- ★ ఇంట్లో వాళ్లంతా ఇంట్లోను, బయట రకరకాల పనులు చేస్తారు.
- ★ కుటుంబంలోని వ్యక్తులందరూ కలిసిమెలిసి పనులు చేసుకోవాలి.
- ★ పెద్దలు రకరకాల పనులు చేస్తారు కాబట్టి కుటుంబానికి ఆదాయం వస్తుంది.
- ★ ఇంటిపనుల్లో పిల్లలు పెద్దలకు సహాయం చేయాలి.
- ★ అన్ని వృత్తులవాళ్లనూ గౌరవించాలి.
- ★ గ్రామంలో రకరకాల వృత్తులవాళ్లు ఉంటారు.
- ★ బడిఈడు పిల్లలందరూ బడికి వెళ్లి చదువుకోవాలి.





ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

## ఇవి చేయండి



### విషయావగాహన

1. కుటుంబంలోని పెద్దలు ఎందుకు పనులు చేస్తారు?

2. కుటుంబంలోని వాళ్లు కలిసి చేసే పనులకు రెండు ఉదాహరణలు రాయండి.

3. కింది పనులలో ఆదాయాన్నిచ్చేవాటికి '◯' చుట్టండి.


| | | |
|---|---|---|
| వండడం | బుట్టలు అల్లడం | ఇల్లు ఊడ్చడం |
| కుండలు చేయడం | బట్టలు ఉతకడం | చదువు చెప్పడం |
| పాత్రలు కడగడం | పండ్లు అమ్మడం | పొలంపని చేయడం |
| ఆటలు ఆడడం | చదువుకోడం | బట్టలు కుట్టడం |
| స్నానం చేయడం | భోజనంచేయడం | పాలు అమ్మడం |

4. మీ గ్రామంలో ఏయే పనులు చేసే వాళ్లున్నారు? వాళ్ల గొప్పతనం ఏమిటి?

5. కింది చిత్రాలు చూడండి. వీళ్లు ఏ యే పనులు చేస్తున్నారు? వీళ్లు లేకుంటే ఏమౌతుంది?








© SCERT not to be republished





### బొమ్మలు గీయండి. రంగులు వేయండి.

1. కింది బొమ్మలు గీయండి. రంగులు వేయండి. వాటిని గురించి మాట్లాడండి.














## సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పని

1. రకరకాల పనులు చేసేవాళ్ల వివరాలు సేకరించండి. వాళ్ల గురించి మాట్లాడండి. బొమ్మలు సేకరించి ఆల్బమ్ తయారు చేయండి. తరగతిలో ప్రదర్శించండి.

2. మీ మిత్రులను అడిగి వాళ్ల అమ్మా, నాన్న ఏయే వృత్తులు చేస్తున్నారో వివరాలు సేకరించండి. పట్టికలో రాయండి.


| క్ర.సంఖ్య. | మిత్రుని పేరు | తండ్రి వృత్తిపేరు | చేసేపని |
|---|---|---|---|
| 1. | | | |
| 2. | | | |
| 3. | | | |
| 4. | | | |
| 5. | | | |
| 6. | | | |
| 7. | | | |
| 8. | | | |
| 9. | | | |

© SCERT not to be republished



3. మీ ఇంట్లో ఈ కింది పనులు ఎవరెవరు కలిసి చేస్తారో '✓' చేయండి

| పనిపేరు | అమ్మ | నాన్న | నేను | తమ్ముడు/అన్న | అక్క/చెల్లి | తాత | నానమ్మ |
|---|---|---|---|---|---|---|---|
| ఇల్లు శుభ్రంచేయడం | | | | | | | |
| వంటచేయడం | | | | | | | |
| నీళ్లు తేవడం | | | | | | | |
| బట్టలు ఉతకడం | | | | | | | |
| పొలం పనులు | | | | | | | |
| కూరగాయలు తేవడం | | | | | | | |
| దుకాణంనుంచి సరుకులు తేవడం | | | | | | | |



## ప్రశంస

1. మీ గ్రామంలో వివిధ రకాల వృత్తులు చేసేవాళ్లు ఉంటారు. వాళ్లను గౌరవించాలి. వాళ్లు ఆ వృత్తులు చేయకపోతే ఏం జరుగుతుందో చెప్పండి. రాయండి.



## ప్రశ్నించడం

1. శివయ్య వాళ్ల ఊర్లోని కమ్మరి శంకరయ్య దగ్గరికీ, కుమ్మరి లింగయ్య దగ్గరికీ వెళ్లాడు. వాళ్లు చేసే పనుల గురించి ప్రశ్నలు అడిగాడు. శివయ్య శంకరయ్యను, లింగయ్యను ఏయే ప్రశ్నలు అడిగి ఉంటాడో రాయండి.



## నేనివి చేయగలనా?



1. కుటుంబంలోని వ్యక్తులు చేసే పనుల ఆవశ్యకతను వివరించగలను. ఔను / కాదు
2. కుటుంబంలో కలిసి చేసే పనులేవో, వ్యక్తిగతంగా చేసే పనులేవో పట్టిక ఆధారంగా వివరించగలను. ఔను / కాదు
3. మా మిత్రుల అమ్మానాన్నలు ఏ ఏ వృత్తులు చేస్తున్నారో పట్టికలో రాయగలను. ఔను / కాదు
4. పిల్లలందరూ పనికి వెళ్లకుండా బడికి వెళ్లాలని తెలుసుకున్నాను. పనిచేసే పిల్లలు కన్పిస్తే బడిలో చేరమని చెప్తాను. ఔను/ కాదు
5. కొన్ని పనిముట్లు / వస్తువుల బొమ్మలు గీయగలను. ఔను/ కాదు
6. వివిధ వృత్తులు చేసే వారిని కలిసి వాళ్ల పనులను గురించి ప్రశ్నించగలను. ఔను / కాదు

© SCERT not to be republished



